


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 198 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 24 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :198 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 24 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఇంధన భయం వద్దు..41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు



- ఎల్పీజీ అవసరాల్లో 60శాతం దిగుమతులపై ఆధారం
- గల్ఫ్ లోని భారతీయుల భద్రతకు ప్రాధాన్యం
- పశ్చిమాసియా నుంచి 3.75 లక్షల మంది భారతీయులను రప్పించాం
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు, ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం
- మూడు వారాలుగా కొనసాగుతున్న ఘర్షణపై ప్రధాని ఆందోళన
- లోక్ సభలో మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

పెన్ పవర్ డెస్క్: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ దేశానికి ఇంధన సరఫరాపై ఎలాంటి అంతరాయం రాకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పార్లమెంట్? లో చేసిన ప్రకటనలో యుద్ధ ప్రభావాలను తగ్గించేందుకు నిరంతరం కృషి కొనసాగుతుం దని, అన్ని రంగాల భాగస్వాములతో సమన్వయం చేస్తూ ప్రభావితులకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా దేశవ్యాప్తంగా కొనసాగుతూనే ఉంటుందని అన్నారు.

మిగతా 2లో

## రోజుకు 1.5జీబీ డేటా వాడుకోమని ఇచ్చి.. డేటా మిగిల్తే మిడ్ నైట్‌కు మాయం చేయడం ఏంటి ?




పెన్ పవర్ డెస్క్:టెలికాం కంపెనీల డైలీ డేటా ప్లాన్స్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో గళమెత్తారు. టెలికాం కంపెనీలు డైలీ డేటా లిమిట్ ప్లాన్స్‌ను తీసుకొచ్చాయని.. డైలీ డేటా ప్లాన్స్ 1.5 జీబీ, 2జీబీ, 3జీబీ 24 గంటల వ్యాలిడిటీతో అందిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రతీ 24 గంటలకు ఈ రీఛార్జ్ ప్లాన్‌లో భాగంగా డేటా రీసెట్

మిగతా 2లో

- అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నేడు భూమిపూజ
- రాజయ్యపేటలో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ ఏర్పాటు
- హాజరైన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి, పవన్ కల్యాణ్, నారా లోకేశ్
- 2029 నుంచి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యంగా నిర్మాణం




# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

## శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్ర మానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబా బు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్

మిగతా 2లో

## 20 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ ను తీసుకొచ్చాం...

# ఇదీ మా స్పీడు

- అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన
- లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యం
- రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయనున్న పరిశ్రమ
- 20 నెలల్లోనే ప్రాజెక్టును సాకారం చేశామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్టీల్ ప్లాంట్‌తో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు, ప్రత్యేక రహదారి నిర్మాణం



పెన్ పవర్ డెస్క్:ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో చారిత్రక అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రపంచ ప్రఖ్యాత ఆర్సెలర్ మిట్టల్–నిప్పన్ స్టీల్ ఇండియా (ఆవీ/చీూ ×అఎఱఠ) ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ప్రకటించారు. కేవలం 20 నెలల వ్యవధిలోనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో ఈ భారీ ప్రాజెక్టును సాకారం చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. ఇది కేవలం స్టీల్ ప్లాంట్ కాదని, భవిష్యత్తులో ఓ స్టీల్ సిటీకి పునాది అని ఆయన అభివర్ణించారు.

### స్టీల్ ప్లాంట్ కాదు.. స్టీల్ సిటీ

రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 11,198 కోట్ల వ్యయంతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమకు అవసరమైన ముడి ఇనుము సరఫరా కోసం ప్రత్యేక పైప్‌లైన్, జాతీయ రహదారిని అనుసంధానిస్తూ

మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

### డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

- 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- రెండు రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడి
- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నామని ప్రకటన



పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై

మిగతా 2లో




## చంద్రబాబు విధానాలు భరోసానిచ్చాయి...

### ఇది లక్షల ఉద్యోగాలు కల్పించే గ్రోత్ ఇంజిన్

- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందన్న లక్ష్మీ మిట్టల్
- ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని వెల్లడి
- సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానాలపై ప్రశంసలు

పెన్ పవర్ డెస్క్:అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రతిపాదిత ఆర్సెలార్ మిట్టల్–నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్ మిట్టల్ మాట్లాడుతూ,

మిగతా 2లో

### వాలంటీర్ల సాయంతో భూ కబ్జాకు యత్నించారంటూ

## వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్‌కు వెల్లువెత్తిన భూ బాధితులు
- పీర్ల చావిడి మాన్యం, అసైన్డ్ భూములను సైతం వదలని అక్రమార్కులు
- అధికారులు, పోలీసులు నిందితులకు కొమ్ముకాస్తున్నారని బాధితుల ఆరోపణ
- ఫిర్యాదులను స్వీకరించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేతలు

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమం భూ బాధితుల ఆవేదనలతో నిండిపోయింది. గత ప్రభుత్వంలోని వైసీపీ నేతలు,

మిగతా 2లో



## పోలీసుల తీరుపై అంబటి ధ్వజం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతానని హెచ్చరిక

- 7 గంటల పాటు తన ఆస్తులపై దాడి చేసి విధ్వంసం సృష్టించారన్న అంబటి
- దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని విమర్శ
- తనను మాత్రం 18 రోజులు జైలుకు పంపారని మండిపాటు
- ఈ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:తన నివాసం, కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసు ల వ్యవహారశైలిని నిరసిస్తూ మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జనవరి 31న సుమారు 7 గంటల పాటు

మిగతా 2లో

## 'రీల్' లైఫ్‌లోనైనా సీఎం అవుతా.. రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా

- వెండి తెరపై సీఎం రోల్ పోషించాలని ఉందన్న మల్లారెడ్డి
- తాను, రేవంత్ రెడ్డి అన్నదమ్ములమేనని వ్యాఖ్య
- 'ఉస్తాద్ భగత్ సింగ్'లో తనకు విలన్ ఆఫర్ వచ్చిందని వెల్లడి



మిగతా 2లో

## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు

- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో రానున్న పరిశ్రమ
- సీఎం చంద్రబాబు నాయకత్వంపై కేంద్రమంత్రి కుమారస్వామి ప్రశంసలు
- ఈ ప్లాంట్ కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కృషి ఉందని కితాబు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకుంటామని స్పష్టమైన హామీ



మిగతా 2లో

పెన్ పవర్

మంగళవారం 24 మార్చి 2026

## ఎడిటర్ వ్యూ

# ప్రపంచాన్ని వణికిస్తున్న చమురు మంటలు

ఇరాన్‌పై అమెరికా తీసుకున్న తాజా సైనిక-రాజకీయ చర్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కీలక మలుపును సూచిస్తున్నాయి. ప్రారంభ దశలో ఈ ఘర్షణను "త్వరగా ముగిసే పరిమిత యుద్ధం"గా భావించిన అమెరికా వ్యూహకర్తలు, ఇప్పుడు దీర్ఘకాలిక సంఘర్షణ, గ్లోబల్ ఆర్థిక ప్రభావాలు, మిత్ర దేశాలపై ఒత్తిడి వంటి అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం కోసం పూర్వాపరాలు, వ్యూహాత్మకమైన అంచనాలు, ప్రస్తుత పరిస్థితులు అన్నీ విశ్లేషించక తప్పదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విధానం "శక్తి ప్రదర్శన ద్వారా వేగవంతమైన ఫలితం" అనే సిద్ధాంతంపై ఆధారపడి ఉంది. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, 2026లో వ్యూహాత్మక మౌలిక వసతులపై లక్ష్యిత దాడులు, మరియు "మ్యాక్సిమమ్ ప్రెషర్" విధానం? కలిసి ఇరాన్‌ను బలహీన పరచి త్వరగా వెనక్కి తగ్గిస్తుందని అమెరికా భావించింది. ట్రంప్ పలు సందర్భాల్లో ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని "తగ్గించాం, దాదాపు నిర్వీర్యం చేశాం" అని ప్రకటించడం కూడా ఈ అంచనాలకే సంకేతం. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ఇరాన్ ప్రత్యక్ష యుద్ధానికి మాత్రమే కాకుండా అసమాన యుద్ధ వ్యూహాలకు ప్రసిద్ధి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, గల్ఫ్ దేశాలపై పరోక్ష దాడులు, మిత్ర దేశాల ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యల ద్వారా అది ప్రతిస్పందించింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20% ఈ మార్గం ద్వారా జరుగుతుండటంతో, ఈ మార్గం మూసివేత ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. అమెరికా భావించిన కీలక అంచనా? ఇరాన్ నాయకత్వంపై దాడి చేస్తే దేశం వెనక్కి తగ్గుతుందన్నది. కానీ ఇరాన్ రాజకీయ వ్యవస్థ వ్యక్తి ఆధారితమైనది కాదు; అది సిద్ధాంత ఆధారిత వ్యవస్థ. ఖమేనీ వంటి నాయకుడిని లేదా సైనిక నాయకులను లక్ష్యం చేసుకున్నా, వ్యవస్థ కొనసాగుతుంది. అంతేకాక, ఇరాన్‌లో "బాహ్య శత్రువు" భావన ప్రజలను ఒకే జెండా కింద చేర్చే సామర్థ్యం కలిగి ఉంది. అందువల్ల నాయకత్వంపై దాడులు దేశాన్ని బలహీన పరచడంలో కంటే ప్రతిఘటనను పెంచే అవకాశమే ఎక్కువ. అమెరికా మరో పెద్ద పొరపాటు? కాల వ్యవధిపై చేసిన అంచనా. ప్రారంభంలో ఇది కొన్ని రోజులు లేదా వారాల్లో ముగిసే ఘర్షణగా భావించ బడింది. కానీ ఇది నాలుగు వారాలకు పైగా కొనసాగుతూ, మరింత తీవ్రతరమవుతోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, "త్వరగా ముగుస్తుంది" అన్న భావన ఇప్పుడు పూర్తిగా చెదిరి పోయింది. దీర్ఘకాలిక యుద్ధం వైపు పరిస్థితి మళ్లింది. చమురు ధరల విషయంలో కూడా అమెరికా అంచనాలు తప్పి పోయాయి. యుద్ధం ప్రారంభానికి ముందు బ్యారెల్‌కు సుమారు వి70 ఉన్న చమురు ధరలు, ఇప్పుడు వి100?వి113 స్థాయికి చేరుకున్నాయి. ఇది కేవలం ఇంధన రంగానికి పరిమితం కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడానికి దారితీసింది. ఈ సంక్షోభం 1970ల ఎనర్జీ షాక్‌లను తలపించే స్థాయికి చేరే ప్రమాదం ఉంది. అమెరికా వ్యూహకర్తలు దీర్ఘకాలంలో చమురు ధరలు తగ్గుతాయని కూడా భావించారు. ఇరాన్ ప్రభావాన్ని తగ్గిస్తే "టెరర్ ప్రీమియం" తగ్గి ధరలు పడిపోతాయని వాదనలు వినిపించాయి. కానీ తక్షణ ప్రభావం పూర్తిగా వ్యతిరేకంగా వచ్చింది? మార్కెట్లలో అనిశ్చితి పెరిగి ధరలు మరింత పెరిగాయి. మిత్ర దేశాల అంశంలో కూడా అమెరికా వ్యూహం చిక్కుల్లో పడింది. యూరప్ వంటి దేశాలు ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధార పడటంతో, ఈ సంక్షోభం వారికి తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. గ్యాస్ ధరలు రెట్టింపు కావడం, పరిశ్రమలపై ప్రభావం, వ్యవసాయ రంగంలో ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదల? కలిసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. అమెరికా మిత్ర దేశాలకు మరో సమస్య భద్రతా పరమైనది. ఇరాన్ స్పష్టంగా హెచ్చరించింది? అమెరికా మద్దతు ఇచ్చే దేశాలపై కూడా దాడులు చేస్తామని. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు, ఆయిల్ సదుపాయాలు లక్ష్యంగా మారే అవకాశం ఉంది. దీని వల్ల మిత్ర దేశాలు "అమెరికా నిర్ణయాల భారం" మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఆర్థికంగా కూడా అమెరికా తానే ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్ ధరలు పెరగడం, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి, వడ్డీ రేట్లపై ఒత్తిడి? కలిసి దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. అంతేకాక, దీర్ఘకాల యుద్ధం జరిగితే అమెరికా సైనిక ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిన అంశం ఇక్కడ స్పష్టమవుతుంది. ఇరాన్ కేవలం ఒక దేశం మాత్రమే కాదు; అది ఒక ప్రాంతీయ ప్రభావ వ్యవస్థ. హిజ్బుల్లా, హూతీలు, షియా మిలీషియాలు వంటి మిత్ర బలగాల ద్వారా పరోక్ష యుద్ధాన్ని కొనసాగించే సామర్థ్యం ఉంది. ఈ "మల్టీ-లేయర్డ్ వార్ స్ట్రాటజీ"ను అమెరికా పూర్తిగా అంచనా వేయలేక పోయింది. ట్రంప్ ప్రభుత్వం మూడు ప్రధాన అంచనాల్లో పొరపాటు చేసింది. మొదటిది? త్వరగా ముగిసే యుద్ధం అనే అంచనా. రెండవది నాయకత్వంపై దాడి చేస్తే ఇరాన్ వెనక్కి తగ్గుతుందనే భావన. మూడవది? చమురు ధరలు మరియు గ్లోబల్ మార్కెట్లపై ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయడం. ప్రస్తుత పరిస్థితి చూస్తే, ఇది పరిమిత యుద్ధం నుండి విస్తృత ప్రాంతీయ ఘర్షణగా మారే ప్రమాదం కనిపిస్తోంది. హోర్ముజ్ జలసంధి సమస్య పరిష్కారం కాకపోతే, చమురు సరఫరా మరింత క్షీణించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది. అందువల్ల "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం? అవును, వ్యూహాత్మకంగా కొన్ని కీలక అంశాల్లో తక్కువ అంచనా వేసింది అని చెప్పాలి. అయితే ఈ ఘర్షణ ఇంకా ముగియలేదు; తదుపరి పరిణామాలు అమెరికా వ్యూహం ఎంతవరకు మారుతుందో, ప్రపంచ శక్తి సమీకరణాలు ఎలా మారుతాయో నిర్ణయిస్తాయి.

## ఇంధన భయం వద్దు..41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు

- మొదటి పేజి తరువాయి

సామాన్యులపై వీటి ప్రభావం ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని చెప్పారు. దేశ అవసరాల్లో సుమారు 60 శాతం ఎల్పీజీ దిగుమతులపై ఆధారపడుతున్నప్పటికీ సరఫరా అనిశ్చిత పరిస్థితుల్లో దేశీయ వినియోగానికి ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తిని పెంచుతున్నామని వెల్లడించారు.

**3.75 లక్షల మంది స్వదేశానికి రప్పించాం**

గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నామని స్పష్టం చేశారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారతీయులకు నిరంతర సహాయం అందిస్తూ ఇప్పటివరకు 3.75 లక్షల మందిని స్వదేశానికి రప్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పలు దేశాధినేతలతో కూడా చర్చలు జరిపినట్లు, భారతీయుల భద్రతపై వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ ఘర్షణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని, అందుకే త్వరిత పరిష్కారం కోసం ప్రపంచ దేశాలు పిలుపునిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక నిల్వలు**

ఇంధనం భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమని, పశ్చిమాసియా దేశాలు ప్రధాన వనరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. సరఫరా నిరంతరత కోసం పలు దేశాలతో నిరంతర సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. హర్మూజ్ జలసంధి మార్గంలో చిక్కు కున్న భారత నౌకలు సురక్షితంగా తిరిగి చేరాయని వెల్లడించారు. దేశానికి 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక చమురు నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, 41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు జరుపుతున్నామని తెలిపారు.

**ప్రపంచంపై యుద్ధ ప్రభావం**

గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ ఘర్షణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధాని తెలిపారు. ఈ పరిస్థితుల్లో త్వరిత పరిష్కారం కోసం ప్రపంచ దేశాలు పిలుపునిస్తున్నాయని పేర్కొన్నారు.

## రోజుకు 1.5జీబీ డేటా వాడుకోమని ఇచ్చి.. డేటా మిగిల్తే మిడ్ నైట్‌కు మాయం చేయడం ఏంటి ?

- మొదటి పేజి తరువాయి

అవుతుందని.. అయితే మిగిలిపోయిన డేటా మిడ్ నైట్‌కు ఎక్స్‌పైరీ అయిపోతుందని ఆయన వివరించారు. ఆ మిగిలిపోయిన డేటాకు ఎలాంటి రిఫండ్ ఉండదని చెప్పారు.

ఇదేదో పొరపాటున జరుగుతుంది కాదని.. ఇది టెలికాం కంపెనీల పాలసీ అని తెలిపారు. అవసరం ఉన్నా లేకపోయినా వాడుకోవాలని లేకపోతే మిడ్ నైట్?కు వ్యాలిడిటీ అయిపోతుందని.. ప్రస్తుతం ఇండియాలో మొబైల్ డేటాను టెలికాం కంపెనీలు ఇలా అందిస్తున్నాయని చెప్పారు. మిగిలిపోయిన.. వాడుకోని డేటాకు డబ్బులెందుకు కట్టాలని.. వాడుకోని డేటాను ట్రాన్స్?ఫర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా జరిగితేనే.. రీఛార్జ్ చేసుకున్న కస్టమర్లకు న్యాయం జరుగుతుందని.. వాళ్లు కడుతున్న డబ్బుకు విలువ ఉంటుందని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో వాదించారు. ఈ అంశంపై ఆయన వాదనతో నెటిజన్లు ఏకపక్షంగా ఏకీభవించారు. ఉదాహరణలతో సహా ఆయన వాదనను బలపరిచారు. ఒక కిరాణా షాపుకు వెళ్లి ఒక కిలో పంచదార కొన్నామనుకుందాం. ఆ కిలో పంచదారలో 800 గ్రాములు మాత్రమే వాడుకున్నాం. ఇంకా నా దగ్గర మిగిలిపోయిన 200 గ్రాముల పంచదారను అర్ధరాత్రి వచ్చి కిరాణా షాపు యజమాని తిరిగి తీసుకుపోడని.. టెలికాం కంపెనీల తీరు మాత్రం ఇందుకు భిన్నంగా ఉందని నెటిజన్లు చెప్పారు. టెలికాం కంపెనీల డైలీ డేటా లిమిట్?పై వినియోగదారుల నుంచి గతంలోనూ తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. అయినప్పటికీ టెలికాం కంపెనీలు డైలీ డేటా వినియోగంపై 24 గంటల వ్యాలిడిటీ మాత్రమే ఇచ్చాయి. రోజుకు ఇంత అని ఆఫర్ చేసిన డేటాను వినియోగదారుడు వాడుకోకపోతే అది అతని సమస్య అని, తమకు ఏం సంబంధం ఉందని.. ఎందుకు ఆ డేటాను యాడ్ చేయాలనే రీతిలో టెలికాం కంపెనీలు వ్యవహరిస్తున్నాయి.

# 20 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ ను తీసుకొచ్చాం... ఇదీ మా స్పీడు

- మొదటి పేజి తరువాయి

నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, అదే ఏడాది డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారని కార్యాచరణను వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఉక్కు ఉత్పత్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**20 నెలల్లోనే సాధించాం**

దేశంలోనే అత్యంత వేగంగా భూసేకరణ, అనుమతులు ఇచ్చి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుందని చంద్రబాబు అన్నారు. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఏపీ సొంతమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సాకారంలో కీలక పాత్ర పోషించిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను ఆయన అభినందించారు. పరిశ్రమ ఏర్పాటుకు భూములను త్యాగం చేసిన రైతులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**విశాఖ కేంద్రంగా ఆర్థిక ప్రగతి**

ఈ ప్రాజెక్టుతో విశాఖ ఎకనామిక్ రీజియన్.. నాలెడ్జ్ ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీకి కీలక కేంద్రంగా మారుతుందని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, దీని ద్వారా 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావడం దేశంలో ఇదే తొలిసారని గుర్తుచేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్, బీపీసీఎల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా మారుతుందని, పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా మూలపేట పోర్టు, జూలైలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి ఉత్తరాంధ్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాయని అన్నారు.

**స్థానిక యువతకే తొలి ప్రాధాన్యం**

ఆర్సెలర్ మిట్టల్ పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి, నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేందుకు పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భూములు త్యాగం చేసిన రైతులకు అండగా నిలవాలని కంపెనీ యాజమాన్యాన్ని కోరారు.

ముఖ్యంగా, ఈ పరిశ్రమలో తొలి ప్రాధాన్యంగా అనకాపల్లి జిల్లా యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన సూచించారు. స్థానిక యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' నినాదాన్ని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా విజయవంతం చేస్తామని పునరుద్ఘాటించారు.

# నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వద్ద ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఏర్పాటు చేయనున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో, దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా ఇది రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**చంద్రబాబు పాలన అద్వితీయం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, అపారమైన పరిపాలనా అనుభవం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా నిలిచింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి వారి నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేశ్ కూడా నిరూపించుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారు" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం అనకాపల్లిని ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు.

**దేశ ప్రగతిలో భాగస్వామ్యం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత్ పారిశ్రామిక పునరుజ్జీవనంలో కొత్త శకంలోకి ప్రవేశించిందని కుమారస్వామి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ రూపకల్పన చేసిన 'వికసిత్ భారత్ 2047', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల్లో భాగంగా దేశీయ ఉత్పాదన గణనీయంగా పెరగాలి. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదనను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏపీకి రావడంతో ఈ ప్రాంతంలో స్టీల్ ఎకోసిస్టమ్ సాకారమైంది" అని వివరించారు. ఈ ప్రాజెక్టు ఉక్కు ఉత్పాదనకు, ఎంఎస్ఎంఈలకు, ఉద్యోగ కల్పనకు ఒక చోదక శక్తిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ ఉక్కుపై స్పష్టమైన హామీ**

ఇదే వేదికపై నుంచి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (=×చీూ) పునరుద్ధరణపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టమైన హామీ ఇచ్చారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను స్థిరీకరించి, గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.11,440 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి, ఉక్కు రంగంలో దాని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో ఆ సంస్థను తిరిగి వృద్ధి పథంలో నిలుపుతాం" అని ఆయన స్పష్టం చేశారు.

**లక్ష మందికి ఉపాధి.. ప్రాంతీయ అభివృద్ధి**

ఈ ప్రాజెక్టును 5,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 17.8 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో పనిచేస్తుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా రూ.11,000 కోట్లకు పైగా పెట్టుబడితో 50 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనున్నారు. ఇది మరో 6,000 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ ప్లాంట్ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కుమారస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ఉత్పాదన ప్రారంభించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## వాలంటీర్ల సాయంతో భూ కబ్జాకు యత్నించారంటూ

# వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- మొదటి పేజి తరువాయి

కొందరు అధికారులు, వాలంటీర్ల సాయంతో తమ భూములను కబ్జా చేశారని, రికార్డులను తారుమారు చేసి తమను రోడ్డున పడేశారని పలువురు బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి, వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**వాలంటీర్లతో కలిసి భూమిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టించారు**

అనంతపురం జిల్లా గుత్తి మండలం కొజ్జేపల్లి గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాసులు తన గోడును వెళ్లబోసుకున్నారు. మార్నెపాలెం గ్రామంలో సర్వే నెం. 4-3లో తనకు వారసత్వంగా సంక్రమించిన 7.44 ఎకరాల భూమి ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన కొందరు స్థానిక నేతలు వాలంటీర్లతో కలిసి తన భూమిని అక్రమంగా బ్లాక్ లిస్ట్‌లో పెట్టించారని ఆరోపించారు. తన భూమిని వేరే సర్వే నంబర్‌లోకి మార్చి, తప్పుడు రికార్డులు సృష్టించారని, దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, తన భూమిని తనకు ఇప్పించాలని ఆయన నేతలను కోరారు.

**పీర్ల చావిడి మాన్యం భూమి కబ్జా**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కానాల గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్, తమ గ్రామంలోని పీర్ల చావిడికి చెందిన 4.40 ఎకరాల మాన్యం భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు. పూర్వం నుంచి తమ పూర్వీకులు ఈ భూమిని సాగు చేస్తూ వచ్చే ఆదాయంతో పీర్ల చావిడి పండుగ నిర్వహించేవారని, కానీ ఇప్పుడు భూమి కబ్జాకు గురికావడంతో సొంత ఖర్చులతో, భక్తుల చందాలతో పండుగ నిర్వహించడం భారంగా మారిందని వాపోయారు.

**9 సెంట్ల స్థలం కోసం దాడి.. కాళ్లు విరగ్గొట్టారు**

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన దాసు రామకృష్ణ, తనపై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. తనకు చెందిన 9 సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి రెండు కాళ్లూ విరగ్గొట్టారని, మైనర్ బాలురతో తల పగలగొట్టించారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు, రెవెన్యూ అధికారులు నిందితులకే వత్తాసు పలుకుతున్నారని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

**రికార్డుల తారుమారుతో అంతులేని వేధింపులు**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది బాధితులు భూ రికార్డుల తారుమారు, అధికారుల నిర్లక్ష్యంపై ఫిర్యాదులు చేశారు.

అన్నమయ్య జిల్లా: భూమిని అమ్మాక, రీ-సర్వేలోని తప్పులను ఆసరాగా చేసుకుని కొనుగోలుదారు తనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నాడని శ్రీనివాసులు అనే బాధితుడు తెలిపారు.

నెల్లూరు జిల్లా: తన భూమికి కొలతలు వేసి హద్దులు చూపాలని ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని కృష్ణారెడ్డి అనే రైతు వాపోయారు.

ఎన్టీఆర్ జిల్లా: తమ పూర్వీకుల స్థలంలోకి కొందరు వ్యక్తులు చొరబడి ఆక్రమణలకు పాల్పడుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

ఏలూరు జిల్లా: పేదలకు కేటాయించిన అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు అక్రమంగా ఓ సంపన్న వ్యక్తి పేరు మీద మ్యుటేషన్ చేశారని, సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా ఇవ్వడం లేదని భాస్కరరావు ఆరోపించారు.

కాకినాడ జిల్లా: 1988లో ప్రభుత్వం ఇచ్చిన డి-పట్టా భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని చిట్టియ్య తెలిపారు.

కృష్ణా జిల్లా: దస్తావేజుల ప్రకారం 1.24 ఎకరాలు ఉండాల్సిన భూమి, ఆన్‌లైన్ రికార్డుల్లో 0.19 సెంట్లుగా నమోదవడంతో రైతు భరోసా వంటి పథకాలు అందడం లేదని చిట్టిబాబు వాపోయారు.

తిరుపతి జిల్లా: ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమిని సాగు చేసుకుంటుంటే, ఎటువంటి నోటీసు లేకుండా పట్టా రద్దు చేస్తానని తహసీల్దార్ బెదిరిస్తున్నారని ఎల్లమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

పల్నాడు జిల్లా: తన ఖాళీ స్థలానికి వెళ్లే దారిని మూసివేసి, గోడ కట్టి, చంపుతామని బెదిరిస్తున్నారని రామారావు అనే వృద్ధుడు ఫిర్యాదు చేశారు.

వీరితో పాటు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య సమస్యలకు ఆర్థిక సాయం వంటి పలు సమస్యలపై కూడా ప్రజలు నేతలకు వినతిపత్రాలు సమర్పించారు.

## 'రీల్' లైఫ్‌లోనైనా సీఎం అవుతా.. రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ సందడి ఖాయం. తాజాగా తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో ముచ్చటించిన మల్లన్న, తన మనసులోని అసలు కోరికను బయటపెట్టారు. రాజకీయంలో సీఎం ఎలాగూ కాలేను, కనీసం వెండితెరపై అయినా ముఖ్యమంత్రి పాత్ర పోషించాలని తనకు బలంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. సినిమాల్లో సీఎం రోల్ వస్తే చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అలా అయినా తన కోరికను తీర్చుకుంటానని నవ్వుతూ చెప్పారు. "రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ రెడ్డి తప్ప మరో పవర్‌ఫుల్ లీడర్ లేరని గతంలోనే చెప్పాను. ఒక రకంగా ఆయన్ను సీఎం చేసింది నేనే" అంటూ తనదైన శైలిలో చమత్కరించారు. రాజకీయాలు ఎలా ఉన్నా, తాను రేవంత్ రెడ్డి అన్నదమ్ములమేనని ఆయన స్పష్టం చేశారు. సినిమాలపై తనకున్న మక్కువను వివరిస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో తనకు విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందని మల్లారెడ్డి వెల్లడించారు. దర్శకుడు హరీశ్ శంకర్ స్వయంగా అడిగినప్పటికీ, విలన్ వేషం వేయడం ఇష్టం లేక తాను సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. విలన్ కంటే తనకు సీఎం లాంటి పవర్‌ఫుల్ పాత్రల పైనే ఆసక్తి ఉందని ఆయన హింట్ ఇచ్చారు.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్... శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి

- మొదటి పేజి తరువాయి

టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## పోలీసుల తీరుపై అంబటి ధ్వజం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతానని హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

తన ఆస్తులపై విధ్వంసం సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు యంత్రాంగంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

తన ఇంటిపై దాడి చేసిన వారికి కేవలం ఏడేళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని, కానీ అదే సెక్షన్లతో తనను మాత్రం 18 రోజుల పాటు జైలుకు పంపడం అన్యాయమని అంబటి మండిపడ్డారు. నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ స్టేషన్ లోని సీసీటీవీ ఫుటేజీని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు. టీడీపీ నేతలు దాడి చేస్తున్నప్పుడు పోలీసులు వారికి పూర్తిగా సహకరించారని, తాను ఫిర్యాదు చేసే వరకు కనీసం సుమోటోగా కూడా కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు ఈ కేసులో దారుణంగా వ్యవహరించారని అన్నారు. ఈ దాడుల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ హస్తం ఉందని నేరుగా ఆరోపించారు. ఈ కేసులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అంబటి స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని, అక్కడ న్యాయం జరగకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మెట్లు ఎక్కేందుకైనా సిద్ధమని హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## చంద్రబాబు విధానాలు భరోసానిచ్చాయి...

- మొదటి పేజి తరువాయి

ఈ పరిశ్రమ అనకాపల్లి ప్రాంతానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందని ప్రకటించారు.

తాను జన్మించిన భారతదేశంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మించడం గర్వంగా ఉందని మిట్టల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన 'ఆత్మనిర్భర్ భారత్', 'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనలో ఇది ఆరంభం మాత్రమేనని ఆయన అభివర్ణించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఈ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలలో విశ్వాసం నింపేలా ఏపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ప్రశంసించారు.

దేశ అవసరాలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాలు, రక్షణ రంగ ఉత్పత్తులు సహా అనేక రంగాలకు అవసరమైన స్టీల్ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తామని చెప్పారు. 50 ఏళ్ల క్రితం తాము తొలి స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు అనకాపల్లిలో నిర్మించేది అత్యంత ఆధునిక ప్లాంట్‌గా నిలిచిపోతుందని మిట్టల్ పేర్కొన్నారు. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# నేడు, రేపు డిగ్రీ కళాశాలలో జాతీయ సెమినార్.



ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయబారతి .

**చింతపల్లిపెంపవర్ మార్చి 23**. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాలుగవ జాతీయ సెమినార్ మంగళ, బుధవారాలలో నిర్వహిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లా డుతూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు కళాశాలల్లో జాతీయ స్థాయి సెమినార్లు నిర్వహిస్తు న్నామన్నారు. క్రీడలలో పోషకాహారం, మాసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం పాత్ర అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సెమినార్లో ప్రధాన వక్తగా హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యా లయం డీన్, హెడ్ ఆఫ్ ది ఫిజికల్ఎడ్యుకేషన్ డాక్టర్ రాజేశ్ కుమార్, రిసోర్సు పర్సన్లుగా టీజీపీఎస్సీ సభ్యుడు. ఓయూ, మాజీ ఉపకులపతి డాక్టర్ ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్ ఇడిశాకు చెందిన సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యోగామ్య పాండ హాజరుకానున్నారన్నారు. రెండు రోజులు పాటు విద్యా విద్యార్థులకు పలు అంశాలుపై పరిశోధనాత్మక బోదన అందిస్తారన్నారు. అలాగే వివిధ విశ్వవిద్యాల యాలు, కళాశాలలకు చెందిన పిజికల్ డైరెక్టర్లు రీసెర్చ్ స్కాలర్లు హాజరై సందేశాలను విద్యార్థులకు 50 దిస్తారన్నారు. ఈఅవకాశాన్ని గిరిజన ప్రాంత విద్యారినీ, విద్యారులు సద్వినియోగం చేసుకోవాలని, ఆమె తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి





కలెక్టర్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 23:** జిల్లాలో రాబోయే ఎండలు, ఉష్ణగాలుల నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో 'సమ్మర్ ఆక్షన్ ప్లాన్' సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం కలెక్టర్ తన కార్యాలయం నుంచి అల్లూరి, పోలవరం జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఐటీడీఏ, కలెక్టరేట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సంతలు, ఆర్టీసీ బస్టాండ్లు, బస్సు షెల్టర్లు, పర్యాటక ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనులు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే కార్మికులు, విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా తగిన నీడ, రక్షణ చర్యలు కల్పించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పశువులకు నీటి వనరులు అందుబాటులో ఉండేలా గ్రామస్థాయిలో నీటి కుంటలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.వ్యవసాయం, ఉద్యానవన పంటలకు నీటి ఎద్దడి లేకుండా చెక్డ్యామ్ల ద్వారా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బ నివారణకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ఎయిడ్ కిట్లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం వడదెబ్బ నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్ను విడుదల చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవతో గిరిజన రైతులకు ఆర్థిక సాయం

మొట్టడం నూకరాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 23:**అన్నదాత సుఖీభవ పథకం ద్వారా గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని పీఎసీఎస్ జీకే వీధి ఛైర్పర్సన్ మొట్టడం నూకరాజు తెలిపారు. జీకే వీధిలో సోమవారం నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా కొంత నగదు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మరికొంత నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని ఆయన వివరించారు. ఈ నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా నిరంతరం సహకారం అందిస్తున్నదని, దీనిని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు సమాజానికి మార్గదర్శకం: కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :**సమాజ సేవలో విశిష్ట స్థానం సంపాదించిన సం ఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. మహాత్మా గాంధీ కంటే ముందే వయోజన విద్య ప్రాముఖ్యతను గుర్తించి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మ రణీయమని ఆయన కొనియాడారు.సోమవారం దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా కలెక్ట రేట్ వీసీ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్తో పాటు అధికారులు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, సమాజంలో విద్యా విస్తరణ, సామాజిక సమానత్వం కోసం వెంకటరెడ్డి చేసిన కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు.వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం సాధన కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయ న ఆశయాలను ఆచరణలో పెట్టి, ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొ ని సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం ప్రతిని ధులు, బీసీ వెల్ఫేర్ అధికారిణి రాజేశ్వరి, ప్రత్యే క ఉప కలెక్టర్ మధుసూదన్, కలెక్టరేట్ ఏవో బీవీ రాణి తదితరులు పాల్గొన్నారు.



# జనగణన2027కు శిక్షణ ప్రారంభం






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్, మార్చి 23:** జనగణన2027 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు ఫీల్డ్ ఎన్యూమరేటర్లకు మూడు రోజుల శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఈ శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియను ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, ప్రజల నుంచి సరైన సమాచారం సేకరించడంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మార్చి 23 నుంచి 25 వరకు మూడు రోజులపాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని 11 మండలాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం 22 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఫీల్డ్ ట్రైనర్లుగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. వీరికి మాస్టర్ ట్రైనర్లుగా సెన్సెస్ అధికారి బి. త్రినాధరావు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ డాక్టర్ పి. జానకిరావు శిక్షణ అందిస్తున్నారు. అనంతరం వీరు మండల స్థాయిలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారాన్ని 'హలో యాప్' ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. దీంతో వేగంగా, తప్పులు లేకుండా డేటా సేకరణ సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమల శ్రీపూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహెత్, ఇన్చార్జి డీఆర్వో అంబేద్కర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠరావు తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



# లోకేష్ ప్రజాదర్బార్కు విశాఖలో భారీ స్పందన

## 84వ రోజు వినతిపత్రాల స్వీకరణలో వివిధ సమస్యలపై ప్రజల వినతులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్య క్రమానికి విశాఖలో మరోసారి విశేష స్పందన లభించింది. నగరంలోని టీడీపీ కార్యాలయంలో 84వ రోజు జరిగిన ఈ కార్యక్రమానికి విశాఖతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆంధ్రా యూ నివర్సిటీ మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు త మ పదవీ విరమణ వయోపరిమితిని 62 సంవ త్సరాలకు పెంచాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మరోవైపు, ఇటీవల విడుదలైన జాబ్ క్యాలెండర్లో విద్యుత్ శాఖకు చెందిన ఏఈఈ, జేఎల్ఎం పోస్టులను కూడా చేర్చి నో టిఫికేషన్ ఇవ్వాలని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.ఇక భోగాపురంలో నిర్మాణం జరుగుతున్న అంతర్జాతీయ విమా నాశ్రయంలో తమకు ఉపాధి అవకాశాలు కల్పిం చాలని విశాఖ ఎయిర్పోర్ట్ పోర్టర్లు ప్రత్యేకంగా మంత్రి లోకేష్ను కలిసి వినతిపత్రం అందజే శారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని శ్రద్ధగా విన్న మంత్రి లోకేష్, సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైన పరిష్కారాలు అందించేం దుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## అణగారిన వర్గాల విద్యా ప్రదాత దొమ్మేటి వెంకటరెడ్డి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 23 :** వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి, ముఖ్యంగా శెట్టిబలిజ సామాజిక వర్గ విద్యా వికాసానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి మహోత్సవంలో ఆయన వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

18వ శతాబ్దంలో సమాజంలో నెలకొన్న అంటరానితనం, నిరక్షరాస్యతను రూపుమాపేందుకు వెంకటరెడ్డి ఎంతో కృషి చేశారని కలక్టర్ గుర్తుచేశారు. కష్టపడే తత్వం, సామాజిక స్పృహ ఉన్న వెంకటరెడ్డి వంటి మహనీయుల జీవిత చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని అనురాధ, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అపరాలు పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 23:** ఆత్మ పథకం సౌజన్యంతో అపరాలు పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు అధిక దిగుబడినిచ్చే మేలైన రకాలను ఎంపిక చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ, విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. జీవ నియంత్రక కారకాలైన సూడోమోనాస్, ట్రైకోడెర్మా విరిడి వంటివాటితో విత్తన శుద్ధి చేసి విత్తనాలు విత్తుకోవాలని చెప్పారు. అలాగే విత్తిన 15 రోజుల తర్వాత వేపనూనె పిచికారీ చేస్తే పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం జి. మహేశ్వరీతో పాటు వ్యవసాయ సిబ్బంది కృష్ణ, జయదేవి పాల్గొన్నారు.

## సంగంవలసలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- 1.44 కోట్ల పీఎం జన్మన్ నిధులతో,1.15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం.
- లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 23.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీ, సంగంవలస గ్రామంలో పీఎం జన్ మన్ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు సర్పంచ్ కొర్రా త్రినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుంగాపుట్టు పిఆర్ రోడ్డు నుండి సంగవలస వరకు 1.44 కోట్ల రూపాయల పీఎం జన్మన్ నిధులతో 1.15 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక అత్యవసర సమయంలో నిత్యావసర సరుకులు తీసుకోరావాలన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, కొత్త తారు రోడ్డు వేయడంతో ఆ సమస్య తీరిందన్నారు. ఈ రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని అనేక సార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం అందజేయడం జరిగిందనీ, అనేక పోరాటాలు చేయడంతో ప్రభుత్వం స్పందించి పీఎం జన్ మన్ ద్వారా నిధులు మంజూరు చేసిందన్నారు. నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణానికి సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదములు తెలిపారు. అయితే కార్యక్రమానికి ముందర రహదారి నిర్మాణానికి కృషి చేసిన సర్పంచ్, ఎంపిటిసిలకు గ్రామస్తులు పూలమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వి.సాధురాం, ఉప సర్పంచ్ ఎ.సత్యం, వార్డు సభ్యులు ఎ.అనంతరం, పిసా సభ్యులు వి నీలకంఠం, వి సైబో, మహేష్, రమేష్, పి.ఆర్ సిబ్బంది రమేష్, వి.రాజు, గ్రామస్థులు నాగేష్, శుక్ర, సోను తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ భూ సమస్యపై ఎమ్మెల్యే కళా వెంకటరావును కలిసిన చుక్క వలస గ్రామ రైతులు..

**పెన్ పవర్ చీపురుపల్లి మార్చి 23.** చీపురుపల్లి ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీసులో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గరివిడి మండలం చుక్క వలస తెలుగుదేశం గ్రామ సీనియర్ నాయకులు శనపతి సత్యనారాయణ ఆధ్వర్యంలో చుక్క వలస గ్రామ రైతులు తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు మాజీమంత్రి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును పార్టీ ఆఫీసులో కలిసి చుక్క వలస రెవెన్యూ రికార్డులో తమ భూమి నీ 22 ఏ నిశిద్ధ జాబితా నుంచి తొలగించి తమ సమస్యను పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే కళా వెంకట్రావుకు విన్నవించుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ సమస్య ఉందని ఈ సమస్యనుపరిష్కరించాలని వారిని కోరారు .దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మీ భూ సమస్యను అధికారుల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనను చూసిన రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చుక్క వలస ఎస్ఎంసి చైర్మన్ శనపతి జగన్నాథం, చుక్కల నాయకులు శనపతిశ్రీనివాస్ రావు, శనపతి తవిటి నాయుడు, శనపతి సింకి నాయుడు పాల్గొన్నారు.



## ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన 'రైతన్న మీకోసం' కార్యక్రమం

### డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి రైతన్నలకు మార్గదర్శనం



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:** మండల కేంద్రంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ అభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి దాసరి గిరిబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల నేపథ్యంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అలాగే తుంపర్ల సేద్యానికి 100 శాతం రాయితీపై పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, వి.వి.ఎస్. ప్రసాద్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ), రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి కోసం ఎమ్మెల్యేకు వినతి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి కల్పించాలనే అంశంపై గూడెం కొత్తవీధి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాడేరు నియోజకవర్గ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజును ఎంపీపీ బోయిన కుమారితో కలిసి వినతి పత్రం అందజేశారు. 1984లో స్థాపించబడిన ఈ పాఠశాలలో గతంలో హాస్టల్ వసతి ఉండటంతో సుమారు 650 మంది విద్యార్థులు చదువుకునేవారని నాయకులు తెలిపారు. అయితే సమీపంలో జిటీడబ్ల్యూఎహెచ్ బాలుర హాస్టల్ ఏర్పాటు కావడంతో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గి ప్రస్తుతం 123 మందికి పడిపోయిందని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం పాఠశాలలో హాస్టల్ వసతి లేకపోవడమేనని స్థానిక విద్యా కమిటీ చైర్మన్ లమ్మసింగి రమేష్ (వైసీపీ పాడేరు నియోజకవర్గ అధ్యక్షులు) తెలిపారు.ఈ నేపథ్యంలో హాస్టల్ వసతి పునరుద్ధరణకు ఎమ్మెల్యే చొరవ తీసుకుని సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని



నాయకులు కోరారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, వైస్ ఎంపీపీ లోత దేముడు, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా వైసీపీ అధ్యక్షుడు వసపరి తిమోతి పాస్టర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, పాడేరు నియోజకవర్గ వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వనపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 ఏళ్లు దాటిన బాలికలకు తప్పనిసరి హెచ్ పి వి టీకా



**వైద్యాధికారిణి రుషశ్రీ సూచన**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 23:**14 ఏళ్లు దాటిన బాలికలు తప్పనిసరిగా హెచ్.పి.వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా వేయించుకోవాలని జీకే వీధి వైద్యాధికారిణి రుషశ్రీ సూచించారు. సోమవారం స్థానిక ఆసుపత్రిలో నిర్వహించిన టీకా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యగా హెచ్.పి.వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.అర్హులైన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా టీకా వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. టీకా ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

## నాటు సారా తయారీ, విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు.





**ప్రొఫెషన్ ఎస్సై ఎస్ కె రహీం.**

**చింతపల్లి పెన్ పవర్ మార్చ్ 23.** నాటు సారా తయారీ విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై ఎస్కే రహీమ్ అన్నారు. సోమవారం జలగలగెడ్డ, లంబసింగి శివారు అటవీ ప్రాంతంలో ఎక్సైజ్ పోలీసులు ఏపీఎస్పీ ప్రత్యేక బృందాలతో కలిసి దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో సారా తయారీకి సిద్ధం చేసిన వం ద లీటర్ల పులుపుని ధ్వంసం చేశారు. అనంతరం లంబసింగి గ్రామంలో నాటు సారా, తయారీ విక్రయా లు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ ఎస్సై మాట్లా డుతూ



జలగలగెడ్డ, లంబసింగి శివారు అటవీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండగా గుర్తు తెలియని వ్యక్తులు సారా తయారీ చేస్తున్నట్టు ప్రజా సంఘాలు, గిరిజనుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈమేరకు అటవీ ప్రాంతంలో దాడులు చేసి, సారా తయారీకి సిద్ధం చేసిన పులుపును ధ్వంసం చేశామ న్నారు. నాటు సారా తయారీ, విక్రయాలు చట్టరీత్య నేరమన్నారు. నాటు సారా వల్ల ప్రజలు విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రజలు సారా తయారీ, విక్రయాలు పూర్తిగా దూరంగా ఉం డాలన్నారు. విక్రయాలు, తయారీ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్కానిస్టేబుళ్లు ఎన్.రాంబాబు, డి. కుమార్, కానిస్టేబుళ్లు డి. రవితేజ, జి. చంద్రరావు పాల్గొ న్నారు.

## ఏప్రిల్ 1 వరకు కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీకేవీధి కేజీబీవీ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం తో పాటు 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థినుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 13 నుంచి 17 వరకు సంబంధిత కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ధ్రువపత్రాలను పరిశీలించి సీట్లను కేటాయిస్తారని వెల్లడించారు. మధ్యలో చదువు మానేసి మళ్లీ విద్యను కొనసాగించాలనుకునే బాలికలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## కార్యదర్శులు పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేయాలి.. డి డి ఓ హేమ సుందర్..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 23** . పంచాయతీల వారీగా కార్యదర్శిలు పన్నులు వసూలే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని చీపురుపల్లి డి డి ఓ కే హేమ సుందర్ కార్యదర్శులకు సూచించారు. సోమవారం నాడు కర్లాం గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పన్నుల వసూలు కార్యక్రమం ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి మండలం మొత్తంగా 78.95% మాత్రమే పన్నులు వసూలు చేశారని, అలాగే మండలంలో 19 పంచాయతీలు ఉండగా అందులో మూడు పంచాయతీలు మాత్రమే గొల్లలములగాం, పుర్రేయవలస మరియు చిననడిపల్లి పంచాయతీలు శత శాతం పన్నులు వసూలు చేశాయని వారి సేవలను కొనియాడారు. మిగిలిన పంచాయతీలు కూడా శత శాతం పన్నులు వసూలు స్థాయికి చేరుకోవాలని కోరారు. చీపురుపల్లి మండలం లో చీపురుపల్లి మేజర్ పంచాయతీ దేవరపొదిలాం, పర్ల వంటి పంచాయతీ లు పన్నులు వసూళ్లలో వెనుకబడ్డాయని, అందుకు గాను అక్కడ పన్నులు వసూలు వేగవంతం చేసేందుకు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పంచాయతీల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి కార్యాలయం ఎదుట కాఫీ రైతుల ఆందోళన

**న్యాయం చేయాలని డిమాండ్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:**కాఫీ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిసిసి కార్యాలయం ముందు కాఫీ రైతులు ఆందోళన చేపట్టారు. గూడెం కొత్తవీధి మండలానికి చెందిన కాఫీ రైతులు పెట్రోల్ బంక్ నుంచి జిసిసి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గాలికొండ ఎం.పి.టి.సి అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ, కాఫీ రైతులు పండించిన కాఫీకి కిలోకు రూ.270 చెల్లించాలని ఎపెక్స్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. అయితే జిసిసి అధికారులు రైతుల వద్ద కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేయడం వల్ల దళారుల వద్ద అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. దీనివల్ల రైతులు కిలోకు రూ.40 నుంచి రూ.50 వరకు నష్టపోయారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, పీవో, గిరిజన సహకార సంస్థ చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంటనే స్పందించి, ఎపెక్స్ కమిటీ నిర్ణయించిన ధరకే కాఫీ కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఇచ్చిన రుణాలను రద్దు చేయాలని ఆయన కోరారు.ఈ ఆందోళనలో వండలం బాలయ్య, చంటిబాబు, కాకూరు వెంకటరమణ, బలరామ్మూర్తి, కొర్ర భూపతి, గడుతూరి సత్యనారాయణ, విజయప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షుడు బత్తుల మార్క్ తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాఫీ రైతులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి





పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్,మార్చి 23:** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని, పంచాయతీ గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు, అల్లూరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచించారు. బుధవారం పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్య, పాడేరుఅరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యకర్తలకు గుర్తింపు కల్పించేందుకు డిజిటలైజేషన్ ద్వారా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యకర్తలకు భద్రత కల్పించడమే కాకుండా, పార్టీ కేంద్ర కార్యాలయంలో నేరుగా సమస్యలు తెలియజేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. పాడేరు నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం కమిటీలు పూర్తయ్యాయని, మిగిలినవి కూడా త్వరగా పూర్తి చేయాలని నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కార్యకర్తను కమిటీల్లో భాగస్వామ్యం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ స్థాయి నుంచి ప్రజలకు వివరించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గాడి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు సీధరి మంగ్లన్న దొరా, వంజరి సీతారాం నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, నుర్మాని మత్యకొండం నాయుడు, కంకిపాటి గిరిప్రసాద్, వివిధ ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## అరకు పార్లమెంట్ పరిశీలకులకు ఘన స్వాగతం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 23:** పాడేరు లో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి తొలిసారిగా విచ్చేసిన అరకు పార్లమెంట్ పరిశీలకులు చింతలపూడి వెంకట రామయ్యకు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీకే వీధి మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, మండల ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీ లోత దేముడు, అల్లూరి జిల్లా క్రిస్టియన్ వింగ్ అధ్యక్షుడు వసుపరి తిమోతి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు వనపల రాజేష్, యువజన అధ్యక్షుడు లమ్మసింగి రమేష్, జీకే వీధి ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం దిశగా నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు

## లంచం డిమాండ్ చేసి ఉచ్చులో చిక్కిన సచివాలయ ఉద్యోగి

- ఏసీబీ రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** విశాఖ నగరంలోని అక్కయ్యపాలెం ప్రాంతంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడుల్లో సచివాలయ ఉద్యోగి పైలా రాజేష్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. అక్కయ్యపాలెం పరిధిలోని 125వ వార్డు లలి తా నగర్ సచివాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వార్డు ఎడ్యుకేషన్ మరియు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న రాజేష్, లలి తా నగర్‌కు చెందిన ద్వారాపురెడ్డి గంగ రాజ్యం కుమారుడు గణేష్ పేరుతో ఉన్న స్థిరాస్తి సెల్‌మెంట్ డీడ్ ప్రాసెస్ చేయడానికి రూ.90 వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. చివరికి రూ.80 వేల వద్ద ఒప్పందం కుదిరింది.

లంచం ఇవ్వడానికి ఇష్టపడని గణేష్, ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు పన్నిన ఉచ్చులో రాజేష్‌ను సచివాలయంలోనే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆయ నను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ దాడుల్లో డీఎస్పీలు రమణ మూర్తి, హర్షిత, సీఐలు శ్రీనివాస్, వెంకటరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. అవినీతి సంబంధిత ఫిర్యాదుల కోసం ప్రజలు 1064 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదిం చాలని ఏసీబీ అధికారులు సూచించారు.

## గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి అజ్ఞానంతో మాట్లాడుతున్నారు వాస్తవాలు తెలుసుకోండి



వైసిపి పార్టీ రాష్ట్ర అడ్వైజర్ కమిటీ మెంబర్ రాజన్న దొర.

**సాలూరు పెన్ పవర్ మార్చి 23 :** గిరిజన సక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వాస్తవాలు తెలుసుకోకుండా అజ్ఞానముతో మాట్లాడుతున్నారని వైసీపీ రాష్ట్ర అడ్వైజర్ కమిటీ మెంబర్ మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సాలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేవలం 18 పడకలు ఆసుపత్రిగా ఉండేదని నాడు 30 పడకల ఆసుపత్రిగా చేస్తూ నిధులు మంజూరు చేసామని, దీంతో 30 పడకల ఆసుపత్రిగా 2019 నిధులు ఇచ్చారని, 2020లో కరోనా ఉందని కరోనా సమయంలో మాస్కులు వేసుకొని అనాటి మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని అన్నారు. అయితే ఆ స్థలం గాడి వీధి హైస్కూల్ స్థలమని పాఠశాల సిబ్బంది, రాజకీయ నాయకులు చెప్పడంతో వారిని ఒప్పించి పాఠశాలకు అదనపు భవనాలు మంజూరు చేసి డిఇఓ ద్వారా ప్రభుత్వ బదిలీ చేయించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాలకు ప్రభుత్వం ద్వారా అదనపు గదులు మంజూరు చేయించి భూమి భూసార పరీక్షలు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 2020 – 2021 కరోనా సమయములో కాంట్రాక్టర్లను ఒప్పించి తొమ్మిది కోట్ల రూపాయలతో నిర్మాణం పనులు నిర్వహించామని తెలిపారు. సాలూరు మండలం శివరాంపురం వంతెనకు అప్పట్లో మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసి వంతెన పనులు ప్రారంభించామన్నారు మండలంలో మామిడిపల్లి సంబర, మెంటాడ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించి అంత మంది ప్రజలకు వైద్య సేవలు అందే విధముగా కృషి చేశామని అన్నారు. మంత్రి సంధ్యారాణి ఆడపడుచులు ఆత్మగౌరవం ఏమయింది ప్రశ్నించారని అప్పటిలో ఆమె ఎమ్మెల్సీగా ఉన్నారని మున్సిపాలిటీ పరిధిలో కేవలము 17 లక్షల రూపాయలు వ్యక్తిగత మరుగుదొడ్లకు నిధులు మంజూరు చేయడంలో విఫలము చెందారని అన్నారు. రెండు నెలల్లో సాలూరు జ్యూట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఆమె ఎన్నికలలో ప్రజలకు హామీ ఇచ్చారని నేటి వరకు కార్యరూపం దాల్చలేదని అన్నారు. అన్ని మున్సిపాలిటీ పరిధిలో మహానుభావుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరు మీదగా అన్ని మున్సిపాలిటీలో అన్న క్యాంటీన్లో మంజూరు చేశారని సాలూరులో నేటి వరకు అన్నా క్యాంటీన్ కార్యరూపం దాల్చలేదని అన్నారు. సాలూరు సిహెచ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గుండెపోటు వచ్చేనా రోగులకు అత్యవసర పరిస్థితుల్లో స్టెమ్ ఇంజక్షన్ అందుబాటులో ఉండేదన్నారు. వైద్య పరంగా మంచి మందులు తెప్పించి సాలూరు పిహెచ్సిలో ఉంచాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి వైసిపి నాయకులు వంగపండు అప్పలనాయుడు, గిరి రఘు వైసిపి జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు మున్సిపల్ చైర్పర్సన్ పోవల ఈశ్వరమ్మ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ వాతావరణ దినోత్సవం ను జయప్రదం చేయండి



- తీరప్రాంతంలో రక్షణ వనాలు పెంచాలి
- భూమికి పూర్వపు శోభను తీసుకు వద్దాం
- విస్తారంగా సామాజిక వనాలు పెంచాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖ మార్చ్ 23 ( పెన్ పవర్)** ప్రపంచ వాతావరణ దినోత్సవం ను జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా వీరెల్లి మండలం , రెడ్డి వారి పల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం జిల్లా సమన్వయ కర్త శివ లక్ష్మి అధ్యక్షతన ప్రకృతి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ తీరప్రాంతంలో రక్షణ వనాలు పెంచాలని కోరారు. ఇందుకుగాను ప్రధానంగా సరుగుడు, మొగలి, తీరం లో పెరిగే గడ్డి, మోర్నింగ్ గ్లోరి తదితర మైన మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. భూమికి పూర్వపు శోభను తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విస్తారంగా సామాజిక వనాలు పెంచాలని కోరారు. ఇందుకుగాను ప్రభుత్వం తో పాటు పారిశ్రామిక వర్గాలు స్పందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కడప జిల్లా సమన్వయ కర్త శివ లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ దినోత్సవం గురించి మాట్లాడుతూ నేటి వాతావరణ పరిశీలనలు (డేటా) భవిష్యత్తు తరాలను రక్షించడంలో ఎలా సహాయపడతాయో తెలియజేయడం అవసరం అన్నారు. ఉపగ్రహాలు, రాడార్ వ్యవస్థలు, వాతావరణ కేంద్రాల వంటి సాంకేతికత ద్వారా ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం అవసరం అని వివరించారు. ప్రతి సంవత్సరం మార్చి 23న వరల్డ్ మెటీరియలాజికల్ ఆర్గనైజేషన్ దీనిని నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా జె వి రత్నం పిచ్చుకల పరిరక్షణ కోసం గూళ్ళు విద్యార్దుల చేత తయారు చేయించడం, పశుపక్ష్యాదుల కోసం వ్యర్థాలు తో నీళ్ళు ఏర్పాటు చేయడం కోసం పాత్రలు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పో మధుసూదన రాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## జనతా వారధి ద్వారా ప్రజా సమస్యలపై కలెక్టర్‌కు బీజేపీ వినతి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లాలో బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు విన తిపత్రం సమర్పించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షు లు పివిఎన్ మాధవ్ సారథ్యంలో కొనసాగుతు న్న ఈ కార్యక్రమం ప్రజలు మరియు ప్రభుత్వా నికి మధ్య వారధిగా పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జనతా వారధి కన్వీనర్ పొలిమేర శ్రీనివాసరావు మా ట్లాడుతూ, రాష్ట్రంలో సంచార, అర్ధ సంచార మరియు డీనోటిఫైడ్ తెగల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ వర్గాల వారికి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనతా వారధి కో–కన్వీనర్ మూల వెంకటరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాడి పురుషోత్తం రమేష్, జిల్లా మీడియా కన్వీనర్ తిప్పనబోయిన కోటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి కంటుభుక్త సునీతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు పిసా కమిటీ చేయూత..!

- తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు నిత్యవసర సరుకులు మరియు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన హుకుంపేట మండల పీసా కమిటీ సభ్యులు.



**హుకుంపేట పెన్ పవర్ మార్చి 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రాప పంచాయితీ రాప గ్రామానికి చెందిన భార్యాభర్తలు గోమంగి సత్తిబాబు రాములమ్మ. అనారోగ్య కారణంగా అకాల మరణం చెందారు కాగా వారికి నలుగురు ఆడ సంతానం ఉన్నారు వారందరూ మిడివైసు కలిగినవారే చదువుల నిమిత్తం హాస్టల్లో విద్యాభ్యాసం సాగిస్తున్నారు. ఇలా ఉండగా వారి తల్లిదండ్రులు అకాల మరణం. ఆ నలుగురు పిల్లలకు శాపంగా మారింది ఆర్థికంగా మరియు. నిత్యవసర సరుకులు కూడా తీవ్ర ఇబ్బంది గురవుతున్నట్లు ఆ గ్రామనికి. చెందిన. పీసా సభ్యుడు పీసా కమిటీ సభ్యులకు తెలియజేయగా స్పందించిన హుకుంపేట మండల కమిటీ. 5000 రూపాయల ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు వంటివి వారికి అందించి చేయూతనిచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా వారిని ఆదుకునే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పిసా మండల అధ్యక్షుడు చప్పలి శంకర్రావు. పీసా మండల ప్రధాన కార్యదర్శి జన్ని వెంకటరమణ పిసా జాయింట్ సెక్రెటరీ జైరాం కొర్ర సంజీవరావు సంతారి ప్రదీప్ రాజు పిసా మెంబర్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఒంటరి వృద్ధ మహిళలకు అండగా హెల్పింగ్ హ్యాండ్స్

- అవసరాలు తీరుస్తూ సాయం అందిస్తున్న అన్నా చెల్లెలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23:** మండలంలో ఒంటరిగా జీవిస్తున్న వృద్ధ మహిళలకు అండగా నిలుస్తూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సేవలు అందిస్తోంది. సంస్థకు చెందిన అన్నాచెల్లెలు విష్ణు, గీత వారి అవసరాలు తెలుసుకుని సాయం చేస్తున్నారు. మండలంలోని రింతాడ పంచాయతీ పరిధి పారికల గ్రామానికి చెందిన వీరు నర్సీపట్నంలోని మల్లేశ్వరరావు మాస్టారు నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థలో సభ్యులుగా పనిచేస్తున్నారు. ఆయన స్ఫూర్తితో పేదలకు సాయం చేయడంలో ముందుంటున్నారు. జీకే వీధి మండల పరిధిలో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. చీరలు, దుస్తులు, నగదు రూపంలో సహాయం చేసి వారి జీవనానికి తోడ్పడుతున్నారు. పారికల పరిసర గ్రామాల్లో ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వీరి సేవా తత్పరతను స్థానికులు అభినందిస్తున్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం



**వైసీపీ యువజన నేతల విమర్శలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :**విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో జిల్లా యు వజన విభాగం అధ్యక్షుడు ఉరుకూటి రామచం ద్రరావు (చందు) ఆధ్వర్యంలో యువజన విభా గం నాయకులు సోమవారం పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఉగాది పర్వదినం సందర్భంగా విడు దల చేసిన 'జాబ్ క్యాలెండర్' పేరుతో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజలను, ముఖ్యంగా యువతను మోసం చేస్తోందని తీవ్రంగా విమ ర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రచారంలో ముందుండి, పనితీరులో మాత్రం విఫలమైందని ఆరోపిం చారు.ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ వంటి హామీలు ఇచ్చిన ప్రభు త్వం, వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినా, రెండేళ్లలో ఒక్కసారైనా ఆ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు.తాజాగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను కూడా విడతల వారీగా అక్టోబర్ వరకు భర్తీ చేస్తామని చెప్పడం ద్వారా నిరుద్యో గులను మోసం చేస్తున్నారని అన్నారు. ఉద్యో గాల సంఖ్యపై ప్రభుత్వ వర్గాల నుంచి విభిన్న ప్రకటనలు రావడం వారి అసమర్థతకు నిదర్శ నమని పేర్కొన్నారు. ఏ విభాగాల్లో, ఏ సంస్థల్లో ఉద్యోగాలు ఇచ్చారన్న విషయంపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని ఆరోపించారు.

వాలంటీర్లకు నెలకు రూ.10,000 వేతనం ఇస్తా మని చెప్పి అమలు చేయలేదని, నిరుద్యోగ భృ తి కింద ప్రతి నెల రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చినా అది కూడా నెరవేర్చలేదని తెలిపారు. ఇప్పటివరకు ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయ లకు పైగా బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ కాలంలో 11.79 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వంలో అది 10.07 లక్షలకు తగ్గిందని, అంటే 1.72 లక్షల ఉద్యోగాలు తగ్గిపోయాయని ఆరోపించారు. వాలంటీర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగించారని తెలిపారు.ప్రస్తుతం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో కేవలం 10,060 పోస్టులు మాత్రమే ఉండగా, రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని అన్నారు. ము ఖ్యంగా పోలీస్, వైద్య, విద్య, విద్యుత్ వంటి రంగాల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం దృష్టి సారించడం లేదని విమర్శిం చారు.ఇక గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా విస్తృత స్థాయిలో ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. మొత్తంగా, జాబ్ క్యాలెండర్ పేరుతో చేస్తున్న ప్రకటనలు పచ్చి మోసమేనని, యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని తీవ్రంగా విమర్శించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కనకల ఈశ్వర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుజ్జు దీరజ్ కుమార్, ఉత్తర నియోజకవర్గ యువజన విభా గం అధ్యక్షుడు మువ్వల సంతోష్ కుమార్, దక్షిణ నియోజకవర్గ యువజన విభాగం అధ్య క్షుడు తాడి రవితేజ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి చంద్రమౌళి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం పెండ్లి రాట ఉడుపు మహోత్సవం





**గాజువాక: పెన్ పవర్, మార్చి 23:**జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఉదయం 9 గంటల 15 నిమిషాలకు సీతారాముల కళ్యాణం పెండ్లి రాట ఉడుపు మహోత్సవం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించడం జరిగినది. మార్చి 27 తేది శుక్రవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు శ్రీరాముల వారి కళ్యాణం సాయంత్రం ఐదు గంటలకి శ్రీరామ పట్టాభిషేకం ఎంతోకాడు రమ్యల్ని కోడి రమణీయంగా వేద పండితులు ఉష శ్రీనివాస్చార్యులు, మాధవాచార్యులు నేతృత్వంలో జరుగునని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. కళ్యాణ అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ హేమలత దంపతులు,పెంటకోట రాజు, జానకి , ఫైడ్ బాబు, ఈశ్వరి ఉమ్మేశ్వరి ,స్వాతి, చిట్టమ్మ, హిమజ, కళ ,రమ, కుమారి, భవాని మరియు సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ పెండ్లిరాట మహోత్సవం



**గాజువాక :పెన్ పవర్, మార్చి 23 :**జీవీఎంసీ 66వ వార్డులో కన్యకా పరమేశ్వరి రోడ్లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి కార్యక్రమానికి ఈ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో
జరిపించే కమిటీ సభ్యులు రెడ్డి ఆధ్వర్యంలో నవమి కార్యక్రమానికి పూజ నిర్వహించి రాట వేయటం ఈరోజు జరిగింది ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో పాటు పూజా కార్యక్రమం నిర్వహించారు.

## 86వ వార్డు పార్కు స్థలాన్ని ఆధునీకరణ చేయమని ఎమ్మెల్యే కి వినతి





**కూర్మన్నపాలెం పెన్ పవర్, మార్చి 23:**తమ కాలనీలో గల పార్క్ స్థలాన్ని ఆధునీకరణ చేయాలని కోరుతూ గాజువాక 86వ వార్డు మాతృశ్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాతృశ్రీ నగర్లో పార్కు కోసం ఏర్పాటు చేసిన స్థలం శుభ్రత,వసతులు లేక అపరిశుభ్రంగా తయారైందన్నారు,వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కాలనీ సభ్యులు ముందుకు వచ్చి పార్కు స్థలంలో ఏర్పడిన చెత్తను శ్రమదానం చేసి పరిశుభ్రం చేశామన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుని కలిసి పార్కుకి మంచి వసతులు కల్పించి అధునాతనంగా పార్కుని తయారు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పార్కు విషయంలో సానుకూలంగా స్పందించారని రాబోయే రోజుల్లో జీవీఎంసీ నిధులతో పార్క్ ని ఆధునీకరణం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే మాతృశ్రీ నగర్ కాలనీలో గల పలు సమస్యలపై అసోసియేషన్ సభ్యులతో పల్లా చర్చించి వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు విశ్వేశ్వరరావు,సుదీర్,గంగాధర్, రామరాజు, ఇరుపూరి రాజు , ఆదినారాయణ , వేణు, కుమార్, సూర్యకుమార్, గరగ అప్పారావు , రమణ, బొబ్బ సురేష్ , రవితేజ, కిషోర్, దీప్తి లెనిన్, అనురాధ,భాగ్య,జయశ్రీ,లక్ష్మీ,మంజుష,శరణ్య, పద్మలత,శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించాలి.





**గుమ్మలక్ష్మీపురం మార్చి 23 పెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం మండలం వంగర గ్రామంలో సోమవారం నాడు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పర్యటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు,సబ్సిడీలు,సంక్షేమ పథకాల గురించి వివరించారు.అలాగే వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకునేందుకు వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగుకు అనుకూల పరిస్థితులు కల్పించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి వ్యవసాయం నిలవాలి రైతన్న గెలవాలి అన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని తెలిపారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు నూతన సాగు విధానాలను అవలంబించి అధిక లాభాలు పొందాలని సూచించారు.సాంప్రదాయ పంటలతో పాటు ఆధునిక సాగు పద్ధతులను కూడా అలవాటు చేసుకోవాలని,ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.6 వేలుకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలును కలిపి మొత్తం రూ.20 వేలును మూడు విడతలుగా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ కద్రక కళావతి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడ్డాకుల నరేష్,రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి,బీజేపీ మండల కన్వీనర్ కద్రక అప్పలస్వామి,అరకు పార్లమెంట్ సహాయ కార్యదర్శి తాడంగి రామారావు,నిమ్మక సింహాచలం,నిమ్మక భాస్కరరావు,నోంద్రుకోన సర్పంచ్,కూటమి నాయకులు,కార్యకర్తలు,రైతులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వస్తువుల నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమం.

**ఎస్‌హెచ్‌జి సభ్యుల వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.**




**గుమ్మలక్ష్మీపురం మార్చి 23 పెన్ పవర్.**మండలంలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎస్‌హెచ్‌జి మహిళా సంఘ సభ్యులకు వినియోగదారుల హక్కులు మరియు నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు.మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్,ఫుడ్ &పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షైనీ ప్రోగ్రాం ద్వారా దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువుల నాణ్యత,బిఐఎస్, ఐ.ఎస్.ఐ ప్రమాణాలు మరియు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా 2026 మార్చి 11,12 తేదీలలో పది రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన సభ్యులకు శిక్షణ ఇవ్వగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తొమ్మిది మంది పాల్గొన్నారు.గుమ్మలక్ష్మీపురం మండలం నుండి మహిళ వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పి.నాగమణి,కార్యదర్శి పి.లావణ్య దీప్తి ఎంపికై శిక్షణ పొందారు.ఈ సందర్భంగా 2026 మార్చి న స్థానిక ఎస్‌హెచ్‌జి సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవీర్ వర్మ,లావణ్య దీప్తి,ఏఎంసీ చైర్ పర్సన్ కద్రక కళావతి,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,బిజెపి జిల్లా నాయకులు నిమ్మక సింహాచలం,మహిళా సంఘాల సభ్యులు,గ్రామీణ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్

**కేంద్రాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** జిల్లాలో నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ కేంద్రాల ఏర్పా టు కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌డబ్ల్యూఎస్ పాలసీ 2025-30లో భాగంగా ఈ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చే స్తున్నట్లు సోమవారం విడుదల చేసిన ప్రకట నలో వెల్లడించారు.ఈ నేపథ్యంలో అర్హత గల సంస్థలు తమ దరఖాస్తులను అధికారిక వెబ్ సైట్లు ష్ట్రజూం://ఱఅజవర్ఖుఅఎష్ట్రతీఖు.ఖజూ.స్త్రశీఙ.ఱఅ మరియు ఎఎఎ.ఖజూం.స్త్రశీఙ.ఱఅ ద్వారా ఆన్‌లై న్‌లో నమోదు చేసుకోవచ్చని సూచించారు.

కలెక్టర్ వివరాల ప్రకారం, ఈ పాలసీ కింద నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ కేంద్రాల ఏర్పాటుకు రెండు వర్గాలను గుర్తించారు. వర్గం 'ఎ' కింద ప్రభుత్వ భవనాలు, వర్గం 'బి' కింద ప్రైవేట్ భవనాలు ఉంటాయని తెలిపారు. అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్న భవనాలను ఎం పిక చేసి, అర్హత గల సంస్థలకు అవకాశాలు క ల్పించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భవనా ల్లో కేంద్రాల ఏర్పాటు కోసం సంబంధిత శాఖ లతో సమన్వయం చేస్తూ స్థలాల గుర్తింపు, అనుమతుల మంజూరు ప్రక్రియలను వేగవం తం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇదే సమ యంలో ప్రైవేట్ రంగం నుంచి కూడా భాగస్వా మ్యం పెరగాలని ఆకాంక్షించారు.జిల్లాలో ఐటీ రంగ అభివృద్ధితో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థానిక ఉపాధి అవకాశాల పెంపుకు ఈ నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్ కేంద్రాలు కీలకంగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల అర్హత సంస్థలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## రింతాడ కారు ప్రమాదంలో బాలుడు మృతి పై కేసు నమోదు



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,మార్చి 23**: మండలంలోని రింతాడ జాతీయ రహదారిపై తోటమామిడి వీధి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎస్సై సురేశ్ సోమవారం వెల్లడించారు.ఆదివారం విద్యుత్ శాఖకు చెందిన ఓ ఉద్యోగి నడిపిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి సమీపంలోని ఇంటిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో లోకేశ్ అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రహదారి నిబంధనలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు.

## మీసాల వారి కుటుంబం ను పరామర్శించిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 23.**

చీపురుపల్లి మండలం ఇటకర్లపల్లి గ్రామంలో మీసాల శ్రీధర్ మరియు నవీన్ కుటుంబ సభ్యుడైన వాళ్ల పెదనాన్న కుమారుడు మీసాల రామకృష్ణ ఉపాధ్యాయుడు ఇటీవల మరణించారు. తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు వారి కుటుంబాన్ని ఈరోజు పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల తెలుగుదేశం అధ్యక్షులు రౌతు కామ నాయుడు, ఏఎంసీ చైర్మన్ రేగాన రామారావు, ఎఎంసి వైస్ చైర్మన్ మరియు పాలవలస మాజీ సర్పంచ్ వలి రెడ్డి శ్రీరాములు నాయుడు, మీసాల శ్రీధర్, మీసాల నవీన్ పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కుకు కేంద్రం పూర్తి మద్దతు పునరుద్ధరణ వేగవంతం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభు త్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి తెలిపారు. సోమవారం ఆయనతో పాటు కేంద్ర సహాయ మంత్రి భూప తిరాజు శ్రీనివాస వర్మ ప్లాంట్‌ను సందర్శించి ఉత్పత్తి ప్రక్రియలను పరిశీలించారు.పర్యటనలో భాగంగా మంత్రులు కోక్ ఓవెన్ యూనిట్‌ను సం దర్శించి ఉత్పత్తి విధానంపై వివరాలు తెలుసు కున్నారు. అనంతరం పునరుద్ధరణలో కీలకమైన బ్లాస్ట్ ఫర్నేస్-3 కార్యకలాపాలను సమీక్షిం చారు. ప్లాంట్ పూర్తి సామర్థ్యాన్ని తిరిగి సాధించ డంలో ఈ విభాగం ముఖ్య పాత్ర పోషిస్తోందని అధికారులు వివరించారు.తరువాత నిర్వ హించిన సమీక్షా సమావేశంలో ప్లాంట్ సీఎండీ మనీష్ రాజ్ గుప్తా ప్రస్తుత ఉత్పత్తి స్థితిగతులు, పురోగతి, భవిష్యత్ లక్ష్యాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కుమా రస్వామి మాట్లాడుతూ, ప్లాంట్ అభివృద్ధికి అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు.కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, గత 20 నెలల్లో కేంద్ర ఉక్కు మంత్రుల రెండు పర్యటనలు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు లభిస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీతో పాటు తీసుకున్న చర్యల ఫలితంగా ప్లాంట్ గత మూడు నెలలుగా లాభా ల బాటలో నడుస్తోందని తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించినట్లుగా 2030 నాటికి దేశ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నులకు పెంచే లక్ష్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ప్లాంట్‌ను మరింత లాభాల్లోకి తీసుకురావడానికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ మతికుమల్లి భరత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, ప్లాంట్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నేడు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

### ప్రవీణ్ మృతి పై క్రైస్తవ లోకంలో ఉన్న అనుమానాలు పోలీసులు నివృత్తి చేయాలి

### మీడియా సమావేశంలో మాజీ ఎంపీ హర్ష కుమార్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై క్రైస్తవ లోకంలో ఉన్న అనుమా నాలను పోలీసులు నివృత్తి చేయాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక లూథర్ గిరి మైదానంలో సాయంత్రం 5 గంటలకు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాల లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ పగడాల ది ప్రమాదం కాదని, హత్య అని శరీరంపై ఐదు ఆరు అనుమానస్పద గాయాలు ఉన్నాయని ఆయన అభిమానులు భావిస్తురని అన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టు గాని, పోస్టుమార్టం రిపోర్ట్ గాని ఇంతవరకు పోలీసులు బయట పెట్టకపోవడం బట్టి సందేహాలు కలుగుతున్నాయన్నారు. గత సంవత్సరం నుంచి పాస్టర్ ప్రవీణ్ పగడాల సమస్మరణ సభ నిర్వహించాలని అనుకున్నామని ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. మంగళవారం నిర్వహించే సభకు క్రైస్తవులు అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే స్థానిక దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని, కుల వివక్షత పాటిస్తున్నారని ప్రజా ప్రతినిధిగా ఇది సరైన విధానం కాదన్నారు. ఆ గ్రామంలో ఒక రోడ్డుపై ఒక వర్గం జరిపే పెళ్లి వేడుకలు జరుగుతుండగా, అదే ఆ రోజుల్లోనే ఒక దళితుడు మృతి చెందడంతో మృతదేహాన్ని తరలించడంలో ఇరు వర్గాలకు వచ్చిన బీదాభిప్రాయాలు కుల వివక్షతకు దారితీసాయని అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఇరు వర్గాలను సమన్వయముతో సముద్రయించాల్సిన ఎమ్మెల్యే ఒక వర్గానికి కొమ్ము కాయడం, దళితులకు వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదన్నారు. చివరకు ఇరు వర్గాల మధ్య కొట్లాటకు దారి తీసిందని తాను సంఘటన ప్రాంతానికి తాను వెళ్లి దళితుల పరామర్శించి పోలీసులను ప్రశ్నించగాకేసు నమోదు చేశారని నిందితులను మాత్రం ఇంతవరకు అరెస్టు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు కుల వివక్షత నానాటికి పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఘాట్ మలుపులో బ్రేక్ ఫెయిల్ బోల్తా పడ్డ అంబులెన్స్ నలుగురికి గాయాలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, మార్చి 23:**మండలంలోని జర్రెల ఘాట్ రోడ్డులో సోమవారం రాత్రి అంబులెన్స్ ప్రమాదం చోటుచేసుకుంది. బ్రేకులు విఫలమవడంతో అదుపుతప్పిన అంబులెన్స్ రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడటంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యుడు మణిదీప్ తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మి అనే రోగిని మెరుగైన చికిత్స కోసం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘాట్ రోడ్డులోని ప్రమాదకర దిగువ మలుపు వద్దకు చేరుకునే సమయంలో వాహనం బ్రేకులు అకస్మాత్తుగా విఫలమయ్యాయి.వాహనాన్ని అదుపులోకి తెచ్చేందుకు డ్రైవర్ ప్రయత్నించినప్పటికీ, వేగం తగ్గకపోవడంతో అంబులెన్స్ రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడింది. ఈ ఘటనలో లక్ష్మి, చిన్నారావు, సీతమ్మ, రూపలు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం అనంతరం సమీప గ్రామాల ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం క్షతగాత్రులను మరో వాహనంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయాలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అంబులెన్స్ సాంకేతిక లోపాలు, ముఖ్యంగా బ్రేక్ వ్యవస్థపై విచారణ కొనసాగుతోంది. ఘాట్ రోడ్లలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు కఠినంగా నిర్వహించాలని, ప్రమాదకర మలుపుల వద్ద రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నలుగురు జీవితాలకు ప్రాణదాత అతడే “మాధవరావు“





- బ్రెయిన్ డెడ్ అయిన మాధవరావు అవయవాలు దానం
- ఘనంగా నివాళులర్పించిన సిపి శంఖ బ్రత బాగ్చి, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు

విశాఖ తూర్పు,పెన్ పవర్, మార్చి 23:ఒక కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన బాధలో కూడా నలుగురు జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశయంతో అవయవ దానం చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచి కీర్తినిశేషంగా మిగిలిచి కీర్తిశేషుడైన అవయవధానుడు మాధవరావు.విశాఖ నగరం పెద గంట్యాడ కు చెందిన ధర్మాల మాధవరావు (57) స్టీల్ ప్లాంట్ల లో కాంట్రాక్ట్ ఉద్యోగగా విధులు నిర్వర్తిస్తున్నారు..ఈనెల 20వ తేదీన గాజువాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయం కావడంతో నగరంలోని ఎంజీఎం 7 హిల్స్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. తలలో తీవ్ర రక్తస్రావం జరగటంతో రక్షించేందుకు ఆస్పత్రి వైద్య బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ అతడి ఆరోగ్యం క్షీణించటం తో సోమవారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించారు.. వైద్య బృందం వారి కుటుంబ సభ్యులకు బంధువులకు అవయవదానం గురించి అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు అవయవ దానానికి అంగీకారం తెలపడంతో బ్రెయిన్ డెడ్ అయిన అతడు నుంచి నుంచి లీవర్,కిడ్నీ, రెండు కార్నియాలు సేకరించారు.జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి కేటాయించారు.ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని అతడి కుటుంబ సభ్యులు తెలిపారు.

**పోలీస్ బ్యాండ్ తో ఘన వీడ్కోలు..**

అవయవ దానం చేసి నలుగురు జీవితాల్లో నూతన వెలుగును నింపిన మాధవరావు మృతదేహానికి పోలీస్ బ్యాండ్ ప్రదర్శించి ఘన వీడ్కోలు పలికారు.. మాధవరావు పార్థవ దేహానికి సిపి శంఖ బ్రత బాగ్చి, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు ఘన నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవ దానం చేసి ప్రజలకు స్ఫూర్తి నింపిన వారికి ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా వీడ్కోలు పలికే విధంగా జీవో నెంబర్ 95 ను జారీచేసిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అవయవదానానికి ప్రోత్సహించిన వైద్య బృందానికి.. అవయవ దానంకు ముందుకు వచ్చిన అతడి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# పీజీఆర్ఎస్‌లో 253 వినతులు

### వేగవంతమైన పరిష్కారానికి కలెక్టర్ కఠిన ఆదేశాలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 23 :** ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం సహించబోమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేం ధిర ప్రసాద్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్)లో నమోదైన ప్రతి విన తిని సంబంధిత శాఖలు సత్వరంగా, నాణ్య మైన రీతిలో పరిష్కరించాలని ఆయన అధికా రులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సోమ వారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీఎంహెచ్ఓ, అటవీ శాఖలకు సూచించారు. పద్మనాభం మండల ఎంఆర్ఓ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసును తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సి పల్ విభాగంలో పనితీరు కొంత మెరుగుపడి నప్పటికీ, కొన్ని జోన్లలో ఇంకా మెరుగుదల అవసరమని పేర్కొన్నారు.డీఈఈ జోన్-1 పరిధిలో ఉన్న లోపాలను వెంటనే సరిచేయా లని, ఏసీపీ జోన్-1, జోన్-4 పరిధిలో పనితీరు ను మెరుగుపరచాలని సూచించారు. పంచా యతీరాజ్, హౌసింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు తమ పనితీ రును మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.21 రోజులు గడువు దాటినా ఫిర్యా దును పరిష్కరించని ఆనందపురం మండల సర్వేయర్‌కు నోటీసు ఇవ్వాలని ఆదేశించిన కలెక్టర్, పదేపదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారు లపై చార్జ్ మెమోలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అధికారులు పిటిషనర్లతో నేరుగా మాట్లాడి సమస్యలను వేగంగా పరిష్కరించా లని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో మొత్తం 253 వినతులు నమోదు అయ్యాయి. అందులో రెవెన్యూ శాఖకు 91, జీవీఎంసీకి 96, పోలీస్ శాఖకు 13, ఇతర శాఖలకు 53 విన తులు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జా యింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌ఛార్జి డీఆర్వో శేషశైలజ, ఏడీసీ సత్యవేణి ప్రజల నుం చి వినతులు స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు వినతులు స్వీకరించగా, అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.



## చీపురుపల్లి వై ఎస్ ఆర్ సి పి ముఖ్య నేతలతో బొత్స భేటీ..



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 23.**ఈ రోజు గరివిడి క్యాంపు కార్యాలయంలో చీపురుపల్లి మండలం ముఖ్య నాయకులతో సమావేశం అయిన మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత శాసన మండలి విపక్ష నేత పెద్దలు శ్రీ బొత్స సత్యనారాయణ గారు .

ఆయనతో పాటు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గారు ,యువ నాయకురాలు శ్రీమతి డాక్టర్ బొత్స అనూష గారు హాజరయ్యారు.

పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, మరియు చీపురుపల్లి మండలం రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చ జరిగింది.

పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కేవీ సూర్యనారాయణ రాజు (పులిరాజు) గారు , మండల ఎంపీపీ ఇప్పిలి వెంకటరనరసమ్మ గారు, జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీను గారు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు గారు,ఇప్పిలి అనంత్ గారు మరియు మండల ఎంపిటిసి లు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మానవతా స్ఫూర్తితో అంగవైకల్యంతో బాధపడుతున్న

- యువతికి వీల్‌చైర్ అందజేసిన
- ఆయుర్ జీవ ఫౌండేషన్





**విశాఖ మార్చ్ 23(పెన్ పవర్)**ఆయుర్ జీవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీల్ చైర్ పంపిణీ కార్యక్రమం మానవతా స్ఫూర్తిని ప్రతిబింబించింది. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి చేతుల మీదుగా మేడివాడ ప్రాంతానికి చెందిన బంగారు కుమారి కుటుంబ సభ్యులకు వీల్ చైర్ అందజేయడం జరిగింది.

బంగారు కుమారి (22 సంవత్సరాలు) పుట్టుకతోనే అంగవైకల్యం మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతూ, నడవలేని స్థితిలో ఉండటం వల్ల ఆమె జీవితం ఎంతో కష్టసాధ్యంగా మారింది. కుటుంబ సభ్యులు కూడా పరిమిత అవకాశాలతో, అమాయకంగా జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఆయుర్ జీవ ఫౌండేషన్, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి వీల్ చైర్‌ను స్పాన్సర్ చేసింది.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఐ. వాణి గారు మాట్లాడుతూ, “సేవ చేయడం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదు. కానీ అవకాశం వచ్చినప్పుడు సహాయం చేయడం మన బాధ్యత. మన దగ్గర ఉన్న సామర్థ్యంతో కొందరికి అయినా ఉపశమనం కలిగిస్తే, అది నిజమైన సేవ” అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారికి సంతోషం కలుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. డీపీఓ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, “ఆయుర్ జీవ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజంగా అభినందనీయం. పర్యావరణ పరిరక్షణ, పిచ్చుకల సంరక్షణ వంటి వినూత్న కార్యక్రమాల తరువాత, ఈరోజు నిర్వహించిన వీల్ చైర్ పంపిణీ కూడా ఎంతో గొప్పది” అని పేర్కొన్నారు. డాక్టర్ పీకే జోష్ మాట్లాడుతూ, “శారీరక మరియు మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక యువతికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయం. ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయుర్ జీవ ఫౌండేషన్ ఫౌండర్ సుబ్బలక్ష్మి హృదయపూర్వక అభినందనలు” అని తెలిపారు.

ఆయుర్ జీవ ఫౌండేషన్ ఫౌండర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, “ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఒకరికి సహాయం చేయగలిగితే అది నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు అందరూ తోడ్పడాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిసిపిఓ హరికృష్ణ, డీపీఓ దాసరి చంద్రశేఖర్, డాక్టర్ పీకే జోష్, పేర్ల భాస్కర్, డాక్టర్ మణిభూషణం, బాధితురాలి కుటుంబ సభ్యులు దిలీప్ పాత్ర తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగన్ హయాంలో దళితులపై దాడులు మర్చి పోయారా?



- ఒక మహిళ కుటుంబ వివాదాన్ని వైసిపి రాజకీయం చేయడం దారుణం
- తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు విమర్శ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**ఒక బాధిత మహిళ కుటుంబంలో జరుగుతున్న వివాదంలో వైసిపి నేతలు అనుచితంగా జోక్యం చేసుకొని నీచ రాజకీయాలకు దిగడం దారుణమని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ సెల్ నాయకులు ధ్వజమెత్తారు. పాలచర్ల కు చెందిన వై విజయ్ దేవి, ఆమె భర్తకు, అత్తకు, జాన్ అనే మరో వ్యక్తికి మధ్య కాపురానికి సంబంధించిన వివాదం చోటు చేసుకోవడం, పోలీస్ కేసుల వరకు వెళ్లడం, పెద్దమనుషులతో చర్చలు జరగడం తెలిసిందే. ఈ సమస్యపై బాధిత మహిళ కుటుంబం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ను సంప్రదించగా, బాధిత మహిళా అత్తతో మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసిపి నేతలు స్వార్థ రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. స్థానిక స్థానిక ఆనం రోటరీ హాల్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ, బాధిత మహిళా కులానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అప్పారావు ఆడియో లో మాట్లాడిన మాటలను వైసిపి నేతలు వక్రీకరించి (ఎడిట్) దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2019,20 24 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన మాజీ ఎంపీ, వైసీపీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేక , అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆదిరెడ్డి వాసు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని తప్పుడు, వక్రీకరించిన వీడియోలు, ఆడియోలతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ హయాంలో డాక్టర్ సుధాకర్ మొదలు దళితున్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన వరకు దళితులపై, మహిళలపై జరిగిన దాడులు దౌర్జన్యాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆర్యపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ దళితులను కించపరిచారని, అన్యాయం జరిగిందని మోసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయంలో దళితులకు జరిగిన అన్యాయాలపై ,అవమానాలపై ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు . మహిళా అయి ఉండి కోడలుకు అన్యాయం చేస్తున్న అత్త చర్యలను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వారి కాపురం నిలబెట్టడం కోసం పెద్దమనిషిగా నిలదీయడం సమంజసమేనన్నారు.

క్వారీ ఏరియాలో దళితులు అభివృద్ధికి ఆదిరెడ్డి కుటుంబం చేసిన, చేస్తున్న సేవలు నగర ప్రజలందరికీ తెలిసిందేనని వారి కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బ కొట్టడానికి వైసిపి నేతలు చేస్తున్న కుట్రని అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ బాధిత మహిళా అత్త చంద్రకళకు దళిత వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండడం, దాన్నుంచి బయటపడేందుకు కోడలు , కొడుకు కాపురాన్ని విడగొట్టేందుకు చంద్రకళ చేస్తున్న చర్యలను అదిరెడ్డి అప్పారావు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని అన్నారు. ఏదో ఒక సంఘటన ను అడ్డం పెట్టుకొని నెలకొక ఎపిసోడ్ లాగా నేత రాజకీయాలకు చేయడం వైసీపీ నేతలకు బ్రాండ్ గా మారిందన్నారు. జగన్ హయాంలో ఎంతమంది మహిళలకు ,దళితులకు న్యాయం చేశారో వైసిపి నాయకులు చెప్పాలన్నారు.తెలుగుదేశం పార్టీ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు మాట్లాడుతూ, ఆదిరెడ్డి అప్పారావు ఆడియో అను ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలోనూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ఇదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యక్తిత్ అనడానికి పాల్పడ్డారని గుర్తు చేస్తూ వారికి ఇదొక అలవాటుగా మారిందని ఆన్నారు. నగరంలో ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజా ధారణను చెడగొట్టడానికి వైసీపీ నేతలు ఆడుతున్న పన్నాగాలని విమర్శించారు. కులాలపరంగా జరుగుతున్న వివాదాన్ని రాజకీయాల్లోకి లా లాగడం సరికాదని అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసుకుని రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని హితవు పలికారు. సమావేశంలో దళిత నాయకులు నాయకులు కోరుమిల్లి విజయ శేఖరు, తానేటి కృపామణి, మోత నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు

## దొమ్మేటి ఆశయాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శం

- జయంతి కార్యక్రమం లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**శెట్టిబలిజ జాతికోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయులని, ఆవిగ్రహాన్ని ఏర్పాటు తో , ఆయన జయంతిని అధికారికంగా జరుపూకోవాడాన్ని సాధించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాకి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శెట్టిబలిజ ఆశాజ్యోతి దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా లాలా చెరువు సెంటర్లోని వాంబే గృహాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శెట్టిబలిజ వర్గానికి చెందిన వారు గత ప్రభుత్వంలో ఉన్నప్పటికీ దొమ్మేటి విగ్రహాన్ని పెట్టించడంలో శీతకన్ను వేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దొమ్మేటి విగ్రహం ఆవిష్కరణ అవసరాన్ని గుర్తించి, శెట్టిబలిజ నాయకులను సంప్రదించి, కార్యరూపంలోకి తెచ్చామన్నారు. యువగళం పాదయాత్ర లో దొమ్మేటి జయంతిని అధికారికంగా జరిపిస్తామని ఇచ్చిన హామీ నెరవేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వాసు గుర్తు చేసారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఈ డిమాండ్ సాధన కోసం మంత్రి వాసంశెట్టి సుభాష్, పితాని సత్యనారాయణ, రెడ్డి సుబ్రహ్మణ్యం లతో కల్సి మంత్రి లోకేష్, మంత్రి సవిత సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగా , ఆమోదించడం జరిగాయన్నారు. తాను భాగం పంచుకున్నందుకు బిసిగా సోదర బిసిలకు సహకరికరించే అదృష్టం దక్కిందని ఎమ్మెల్యే వాసు హర్షం వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ సవితలకు ధన్యవాదాలు తెలియజేసారు. మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీలకు అతీతంగా కృషి చేద్దామని అయన పిలుపు ఇచ్చారు. అధికారం, రాజకీయాలు తాత్కాలికమని, జాతి శాశ్వతమని ఎమ్మెల్యే వాసు ఆన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కో ఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ కి స్వాగతం పలికిన కొట్టు నాగు.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**మాజీ మంత్రివర్యులు, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కో ఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ కి పెద్ద తాడేపల్లి గ్రామం లో స్వాగతం పలికిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, తణుకు పరిశీలికులు, కొట్టువెంకట్ (నాగు) ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం టౌన్, రూరల్, పెంటపాడు మండలం,వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు పాలుగున్నారు.

## గ్లోబల్ కనెక్ట్“ సిరీస్ భాగంగా “సేంద్రీయ వ్యవసాయంలో నవీన ఆవిష్కరణలు”






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23**:వెంకటరామన్నగూడెం లోని డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో “ గ్లోబల్ కనెక్ట్“ సిరీస్ కార్యక్రమంలో భాగంగా “సేంద్రీయ వ్యవసాయంలో నవీన ఆవిష్కరణలు” అనే అంశంపై ఆన్లైన్ వెబినార్ను ఈ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఉపకులపతి డా. కె. ధనుంజయరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ఇండస్ట్రియల్ & ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా. సిహెచ్. రూత్ స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఫోమ్ ఆర్గానిక్స్ ఆసియా డైరెక్టర్ (పాలసీ & స్ట్రాటజీ) డా. షైఖ్ తన్వీర్ హుసేన్, సేంద్రీయ వ్యవసాయంలో తాజా సాంకేతికతలు, గ్లోబల్ ట్రెండ్స్ మరియు మార్కెట్ అవకాశాలపై మరియు సేంద్రీయ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ పై విస్తృతంగా వివరణ ఇచ్చారు.

ఈ క్రమంలో గ్లోబల్ ఆర్గానిక్ ఫుడ్ మార్కెట్ 500 బిలియన్కు చేరుకోవడం, అలాగే 2030 దిశగా సుమారు 13% వృద్ధిరేటుతో విస్తరించనున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి అని, ఆరోగ్యంపై అవగాహన పెరగడం, రసాయన రహిత ఆహారంపై వినియోగదారుల ఆసక్తి ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో నాణ్యత మరియు విశ్వసనీయత కోసం సర్టిఫికేషన్ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశించడానికి కఠిన ప్రమాణాలను పాటించడం అవసరమని తెలిపారు. ట్రేసబిలిటీ వ్యవస్థలు, బ్లాక్చైన్ టెక్నాలజీ, డిజిటల్ సప్లై చైన్ వంటి ఆధునిక పద్ధతులు రైతులకు మార్కెట్ అవకాశాలను పెంచుతాయని వివరించారు. సేంద్రీయ వ్యవసాయం కేవలం ఉత్పత్తి కాకుండా పర్యావరణ పరిరక్షణ, మట్టిసారాన్ని మెరుగుపరచడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలను కలిగిస్తుందని చెప్పారు. అయితే పరిశోధనకు నిధులు మంజూరు చాలా అవసరం అని దీనిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ఉపకులపతి డా.కె.ధనుంజయరావు మాట్లాడుతూ “ రైతుల కోసం తక్కువ ఖర్చుతో నిల్వ సౌకర్యాలు (జీరో ఎనర్జీ కోల్డ్ స్టోరేజ్), అర్బన్ ఆర్గానిక్ గార్డెనింగ్ (సాక్ గార్డెన్స్) వంటి వినూత్న పద్ధతులు ను ప్రోత్సహించేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తామని, సర్టిఫికేషన్ చేసిన ఆర్గానిక్ ఆహారం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించడం, రైతుల ఆదాయం పెరగడానికి ఉపయోగపడతాయని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రోజుకు వ్యక్తికి కనీసం 200 గ్రాముల కూరగాయలు తీసుకోవాల్సిన అవసరం ఉంది . ఈ విషయాలను ప్రచురం చేయాలని, రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం. మాధవి వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు.

## లయన్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు... సందర్బంగా డైమండ్

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డౌన్ సిండ్రోమ్ డే..



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో పేరిచర్ల ఫౌండేషన్ పేరిచర్ల మురళి కృష్ణంరాజు సౌజన్యంతో ఘనంగా నిర్వహించి దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులను సెలవులతో సన్మానించి జ్ఞాపకాలు అందజేసి అభయం లియో లయన్స్ క్లబ్ ఛైర్ పర్సన్ లియో మాధురి మండే దివ్యాంగుల చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్ పెన్సిల్స్ స్నాక్స్ అందజేసి మాట్లాడుతూ మన శరీరంలోని ప్రతి కణంలో ఒక కేంద్రకం ఉంటుందని అక్కడ జన్యుపదార్థం జన్యువులలో నిలువ చేయబడుతుంది జన్యువులు మనకు సంక్రమించిన అన్ని లక్షణాలకు కారణమయ్యే సాంకేతికాలను కలిగి ఉంటాయి మరియు క్రోమోజోములు అని పిలవబడే కడ్డీ ఆకారపు నిర్మాణాల వెంట సమూహాలుగా మార్చబడి ఉంటాయి సాధారణంగా ప్రతి కణము యొక్క కేంద్రంలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. వాటిలో సగం చొప్పున తల్లిదండ్రుల నుండి వారసత్వముగా వస్తాయి ఒక్క వ్యక్తికి 21వ క్రోమోజోమ్ యొక్క పూర్తి లేదా పాక్షిక అదనపు ప్రతి ఉన్నప్పుడు డౌన్ సిండ్రోమ్ సంభవిస్తుంది ఈ అదనపు జన్యు పదార్థం అభివృద్ధి కమాన్ని మార్చి డౌన్ సిండ్రోమ్ సంబంధించిన లక్షణాలకు కారణం అవుతుంది తక్కువ కండరాల టోన్ పొట్టిగా ఉండటం కళ్ళు పైకి వాలి ఉండటం మరియు అరచేతిలో మధ్యలో ఒక లోతైన మడత ఉండటం డౌన్ సిండ్రోమ్ యొక్క కొన్ని సాధారణ లక్షణాలు పొట్టిగా ఉంటారు నాలుకపై చీలికలు ఉంటాయి, మాటలు స్పష్టంగా మాట్లాడలేరు సప్పిడి ముక్కు కలిగి ఉంటారు చేతి వేళ్లు పొట్టిగా ఉంటాయి మొదలగు లక్షణాలు కలిగి ఉంటారు ముఖ్యంగా 40 సంవత్సరాల దాటిన గర్భం ధరించిన వారికి డౌన్ సిండ్రోమ్ పిల్లల పుట్టే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారని తెలిపారు ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ పిల్లలు లక్షణాలు చిన్న వయసులోనే గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా మంచి మార్పులు వస్తున్నాయని సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రంలో ఉచితంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని డౌన్ సిండ్రోమ్ పిల్లలు డాన్స్, మ్యూజిక్ ఎక్కువగా ఇష్టపడతారని పిల్లల్లో అనుకరణ శక్తి ఎక్కువగా ఉంటుందని స్పష్టంగా మాట్లాడలేరని ప్రత్యేక శిక్షణ ద్వారా మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లల మధ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్లో మనోదర్యాన్ని పిల్లల తల్లిదండ్రులకు స్ఫూర్తిని నింపుతున్న పేరిచర్ల ఫౌండేషన్ మురళి కృష్ణంరాజు కు తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ అందరికీ ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే డైమండ్స్ లయన్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు సందర్బంగా దివ్యంగులకు స్నాక్స్ పండ్ల రసాలు. బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డైమండ్ లియో క్లబ్ అధ్యక్షులు కాళ్ళ కార్తీక్ ధర్మ తేజ డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులు యర్రా ఆంజనేయ స్వామి. రాజు, నరేష్, భవిత సెంటర్ దివ్యాంగులపిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు జన్మదిన వేడుకలు.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు వారి సతీమణి శ్రీమతి సుధా, దంపతులు ఇద్దరు వడ్డి రఘురామ్ పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం లో వైసీపీ నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం పుంతలో ముసలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వడ్డీ రఘురామ్ అభిమానులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం వైసీపీ నాయకులు, కార్యకర్తలు వడ్డీ రఘురామ్ అభిమానులు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, స్వీట్స్, పళ్ళు పంపిణీ చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com